విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 8 డిసెంబర్ 2025 | 8 పేజీలు

కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 08న సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా మీ కోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

చికుబుకు.. చికుబుకు రైలు..

సీమలో పరుగులు ఎప్పుడో

- కలగానే మిగిలిన 'వందేభారత్' రాక
- ఆరేళ్లుగా ప్రయాణికుల ఎదురు చూపులు
- కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీమ ఎంపీలపై ఆగ్రహం

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణం కలలో ఒక మెలకువగా మిగిలింది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాయలసీమ ఎదురు చూపులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక రైళ్ల ప్రోత్సహానికి నడిపిస్తున్న వందేభారత్ ఎక్స్ప్రెస్ ప్రారంభమైనదానికి ఆరేళ్లు గడిచినా, రాయలసీమ ప్రజలు ఇంకా దాని సేవలను ప్రత్యక్షంగా చూడలేకపోతున్నారు. గంటకు 130 నుంచి 160 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తే ఈ రైలును కడప జిల్లా మీదుగా నడపాలని ప్రయాణికులు, ప్రజా సంఘాలు పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ, ఇప్పటికీ కేవలం రన్ ట్రయల్స్ వరకే పరిమితమైపోయిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రాంత అభివృద్ధిలో వేగవంతమైన రైలు సేవలు కీలకమని భావించే రాయలసీమ ప్రజలు ప్రచారంలో కాదు, ప్రయాణంలో కూడా ఈ రైలు దూసుకెళ్తే మంచిదేమో" అని అంటున్నారు. కడప, తాడిపత్రి, పులివెందుల ప్రాంతాల నుంచి ఈ ఎక్స్ప్రెస్‌పై భారీ ఆసక్తి ఉన్నప్పటికీ, దాని సాధికారిక ప్రారంభంపై మాత్రం ఇంకా స్పష్టత లేదు. ప్రాంత ప్రజలు కేంద్ర ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకొని, రాయలసీమ రైల్వే మార్గానికి ఈ ఆధునిక రైలు సేవ అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. జిల్లాకు చెందిన చాలా మంది చదువు, ఉపాధి కోసం చెన్నై, హైదరాబాద్‌కు తరచూ వెళ్తుంటారు. కలియుగ దైవమైన వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది భక్తులు తరలి వస్తారు.

– విశాలాంధ్ర-వేంపల్లి..

..మిగతా 2లో

శనగ పంటపై చిగురిస్తున్న ఆశలు

- నిన్న మొంథా నేడు దిత్వా
- వరుస తుపానులతో తల్లడిల్లిన రైతాంగం
- వర్షాలు ఆగిపోవడంతో ఊపిరి పీల్చుకుంటున్న అన్నదాత

విశాలాంధ్ర-వేంపల్లి: వానలు ఆగిపోవడంతో శనగ పంటపై ఆశలు చిగురిస్తున్నాయి. వరుస తుపానులతో తల్లడిల్లిన రైతాంగం ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటోంది. శనగ పంట ఎప్పుడు వేసినా ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతాయి. గతంలో కూడా ఇలాంటి పరిస్థితులే రైతులకు ఎదురయ్యాయి. పైరు సున్నితం కావడంతో భారీ వర్షాలకు నిలదొక్కుకునే సామర్థ్యం ఉండదని రైతులు చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే సాగితే మరోమారు విత్తనం వేయాల్సి ఉంటుందని రైతులు ఆలోచిస్తున్నారు. ఒకటి కాదు రెండు తుపానులు వరుసగా రావడంతో శనగ రైతులకు కోలుకోలేని దెబ్బతగిలింది. దీంతో శనగ పంటపై ఆశలు ఆవిరయ్యాయని రైతులు చెబుతున్నారు. మొంథా మరువకముందే దిత్వా మరో తుపాను వచ్చింది. ఈ తుపాను వల్ల కురిసిన చినుకులు శనగ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. రబీ సీజన్‌లో విత్తనం సాగించిన నేపథ్యంలో శనగ రైతుల మనసుల్లో ఆందోళన మొదలైంది. ఈ ఏడాది ప్రభుత్వం రాయితీ ధరలకు విత్తన శనగలను అందించడంతో శనగ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. పొలాలన్నీ సిద్ధం కావడంతో రైతులు విస్తారంగా శనగ విత్తనం వేశారు. ప్రస్తుతానికైతే మొలక దశలో పంట ఆరోగ్యంగా కనిపిస్తున్నా, ఆకాశం కమ్ముకున్న మేఘాలు వాళ్లలో సందేహాలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటి వరకు కురిసిన

..మిగతా 2లో

వైసిపి బలోపేతమే లక్ష్యం

– ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే మన అందరి లక్ష్యం అని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జమ్మలమడుగు మండలంలోని గురిగినూరు, మైలవరం మండలంలోని వేపరాల గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మండల పరిశీలకులు గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి జెండాలను గ్రామాల్లో ఎగరడంతోపాటు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు ఈ గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమిటీలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కమిటీ సభ్యులందరూ కలిసీ కలసికట్టుగా పనిచేసే పార్టీని పటిష్టం చేసేందుకు శక్తివంతన లేకుండా కృషి చేయాలని కోరారు. కమిటీ సభ్యులందరూ నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేత నారపు రెడ్డి మోహన్ రెడ్డి, పెద్దముడియం పరిశీలకులు చిన్న కోమెర్ల ర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, బీసీ నేత రామాంజనేయులు,వినయ్ కుమార్ రెడ్డి నార్జంపల్లె శివారెడ్డి, వద్దిరాల ఉపసర్పంచ్ కులయప్ప, దోడియం కిషోర్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శనగ పంటపై చిగురిస్తున్న ఆశలు

మొదటి పేజీ తరువాయి

వర్షాలు పంటకు పెద్దగా ఇబ్బంది కలిగించలేదని రైతులు చెబుతున్నా, దిత్వా తుపాను ప్రభావం వల్ల కురిసిన వర్షాలు వల్ల పంట నిలదొక్కుకోదేమో అన్న భయం వారిని వెంటాడుతోంది. మొలక దశలో నీరు ఎక్కువైతే వేర్లు కుళ్లిపోవడం, తెగుళ్ల పెరగడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు దిగుబడి సక్రమంగా అంచనా మేరకు ఇంటికి చేరుతుందన్న నమ్మకంతో లేరు. ప్రతి ఏటా ఒకటి కాదు, రెండు కాదుప్రకృతి పరీక్షలే. ఇప్పుడు కూడా అదే దృశ్యం పునరావృతమవుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, అనూహ్య వాతావరణ మార్పులతో రైతు నష్టపోతే, ప్రభుత్వ ఆర్థిక సాయం తప్ప వారికి ప్రత్యామ్నాయం లేదన్న వాస్తవం తిరిగి చర్చకు వచ్చింది. ముందస్తుగా సంవత్సరానికి వాతావరణ బీమా, గుర్తింపు పొందిన నష్ట పరిహార చర్యలు, వ్యవసాయ అధికారుల తరచు పర్యవేక్షణ తప్పనిసరి అవసరాలుగా రైతులు చెబుతున్నారు. ప్రకృతి అనుకూలిస్తేనే రైతు శ్రమ ఫలిస్తుంది. శనగ రైతు ఆశలు పంట మాదిరిగానే బలపడాలని, రాబోయే రోజులు పంటకు అనుకూలంగా ఉండాలని రైతు సమాజం అంతా ఎదురు చూస్తోంది.

కాణిపాకంలో పోటెత్తిన అయ్యప్ప స్వామి భక్తులు

విశాలాంధ్ర-పూతలపట్టు: ఐరాల మండలం శ్రీస్వామి వారి ఆలయం నందు ఆదివారం సెలవు దినం కావడంతో పోటెత్తిన భక్తుల రద్దీ, అయ్యప్ప స్వామి భక్తులతో కిక్కిరించిన కాణిపాకం ఆలయం మాడా విధులు, భక్తులకు తగిన సౌకర్యాలను ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు.

బ్రహ్మంగారి మఠం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేసే పనిలో అధికారులు నిమగ్నమైనారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పరిధిలో ఉన్న ఆలయాలు శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, జగన్మాత శ్రీఈశ్వరీ దేవి అమ్మవారి మఠం, శ్రీకక్కయ్య మఠం, గ్రామదేవత శ్రీపోలేరమ్మ అమ్మవారి ఆలయాల అభివ ృద్ధి చేసేందుకు ఆర్కిటిక్ అధికారులు మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తున్నారు. ఆలయాలకు ప్రతిరోజు భక్తులు ఎంతమంది వస్తారు ఆలయ పరిసరాలు ఎలా ఉండాలి ఆలయానికి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు వసతి, రవాణా,చారిత్రక నేపథ్యం ఉట్టిపడేలా ఆధ్యాత్మిక మరింతగా భక్తులు వచ్చేలా ముందస్తు ప్రణాళికలతో మాస్టర్ ప్లాన్ లను రూపొందిస్తున్నారు. కళ్యాణకట్ట వనాలు, పచ్చదనము, గార్డెనింగ్, ఆధ్యాత్మిక చిహ్నాలు మ్యూజియం, ఉద్యానవనాలు, డిజిటల్ స్క్రీన్, సాంస్కృతిక కళామందిరం, తోరణాలు, అభివృద్ధి, సిసి కెమెరాలు ఏర్పాటు తదితర అంశాలపై ప్లాన్ తయారు చేస్తున్నారు.

మాడ వీధుల అభివృద్ధికి ఇబ్బందులు తప్పవా ?

శ్రీ మద్విరాట్ పోతులూరు శ్రీవీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం, జగన్మాత ఈశ్వరిదేవి అమ్మవారి మఠం పరిసర ప్రాంతంలోని తూర్పు మాడవీధుల్లో అభివృద్ధి పనులకు ఇబ్బందులు కలిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. తూర్పు మాడవీధుల్లోని ఎడమ చేయి పక్క ఉన్న అంగళ్లను పూర్తిగా తొలగించి ప్రాకారంతోపాటు పచ్చిక ఏర్పాటు చేయుటకు ఆర్కిటెక్ అధికారులు సూచిస్తున్నారు. ఎడమ పక్క ఉన్న ఖాళీ స్థలంలో కింది భాగంలో షాపింగ్ మాల్ పైన భక్తులకు వసతులు కల్పించే విధముగా ప్లాన్ రెడీ చేస్తున్న సమయంలో తాత్కాలికంగా దుకాణాదారులకు తల కేటాయింపు చేయడంపై మాస్టర్ ప్లాన్‌కు కొంత ఇబ్బంది కలిగే అవకాశాలు ఉన్నట్లు చర్చించుకోవడం కొసమెరుపు. ఆర్కిటెక్ అధికారులు సలహాలు సూచనలు లేకుండానే పాత సత్రాల స్థానంలో దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు ఒక్కసారి మనస్సాక్షిగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. కూటమి మండల నాయకులు ఒకసారి ఆలోచించండి. మాస్టర్ ప్లాన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఆధ్యాత్మిక క్షేత్రాల అభివ ృద్ధిలో భాగముగా ప్రసాదం స్కీం కింద దాదాపు 70కోట్లకు పైగా నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆర్కిటెక్ అధికారులు వచ్చిన సమయంలో ఉన్న ఖాళీ స్థలాలను తాత్కాలిక షాపింగ్ మాల్‌లో నిర్మిస్తే రాబోవు రెండు మూడు నెలల్లో చేపట్టబోవు అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా కాస్త ఆలోచించండి అభివృద్ధికి అందరూ సహకరించాలి.

చికుబుకు చికుబుకు రైలు..

సీమలో పరుగులు ఎపుడో..

మొదటి పేజీ తరువాయి

సికింద్రాబాద్ నుంచి తిరుపతి /సికింద్రాబాద్-చెన్నైల మధ్య వందేభారత్ నడిపితే పెద్దసంఖ్యలో ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి కడప మీదుగా సికింద్రాబాద్- చెన్నై(740 కిలోమీటర్లు), సికింద్రాబాద్- తిరుపతి (625 కి.మీ)ల మధ్య ఒక వందే భారత్ రైలును నడపాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు. ఈ దిశగా పార్లమెంట్ సభ్యులు, రాజకీయ ప్రముఖులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని నిపుణులు, మేధావులు, సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రారంభం-ప్రయాణ సౌకర్యాలు

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును 2019 ఫిబ్రవరి 15న ప్రధాన మంత్రి మోదీ ప్రారంభించారు. గతంలో ట్రైన్ 18 పేరుతో ఉంది, దీనిని 2019 జనవరి 27న "వందేభారత్ ఎక్స్ప్రెస్" అని పేరు మార్చారు. ఈ రైలును తొలిసారిగా న్యూఢిల్లీ -వారణాసి మధ్య నడిపారు, ఇది మేక్ ఇన్ ఇండియా చొరవలో భాగంగా చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారైంది. ఇది సెమీ-హై-స్పీడ్ రైలు, గంటకు 160కి.మీ వరకు వేగంతో ప్రయాణించగలదు, పరీక్షా వేగం 180కి.మీ. ఆటోమేటిక్ డోర్లు, రిక్లైనింగ్ సీట్లు, వై-ఫై వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తూ విస్తరించింది. ప్రయాణ నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడం, ప్రాంతీయ చలనశీలతను పెంచడం ఈ రైలు ప్రత్యేకత. ఈ రైలును కడప జిల్లాలో నడిచేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కడప జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మనిషిని సన్మార్గం వైపు నడిపించే ఆయుధం భగవద్గీత

- హెచ్డిపిపి కార్యదర్శి రఘునాథ్ - విజేతలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-తిరుపతి: మానవ సమాజాన్ని సన్మార్గంలో నడిపే శక్తి భగవద్గీతకు ఉందని హెచ్డిపిపి కార్యదర్శి శ్రీరాం రఘునాథ్ అన్నారు. టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో భగవద్గీత శ్లోకాల కంఠస్తం పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఆదివారం ఉదయం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కోణంలో మనిషి ఎలా జీవించాలో భగవద్గీత తెలియజేస్తుందన్నారు. చెడు మీద మంచి విజయం సాధించడమే గీతా సారాంశమన్నారు. చిన్న వయస్సులోనే భగవద్గీత శ్లోకాలను శాస్త్రబద్ధంగా పఠించడం, దానిలోని సందేశం అర్థం చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. అనంతరం గీతా జయంతి వేడుకలలో మొదటి విభాగం నందు ప్రథమ బహుమతి 1. కెపి ముకుంద, ద్వితీయ బహుమతి కేపీశ్రీ, తృతీయ బహుమతి వైష్ణవి పొందారు. రెండవ విభాగంలో.. నిశాంత్ చక్రవర్తి, జస్వంత్, నాగవేణి మూడవ కేటగిరీలో.. వెంకటనారాయణ, లహరి, ఉమామహేశ్వరి బహుమతులు గెలుపొందారు. విజేతలకు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీరాం రఘునాథ్ బహుమతులు ప్రదానం చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 59 కేంద్రాలతోపాటు, చెన్నై, బెంగుళూరు నందు ఈ గీతా జయంతి వేడుకలను హిందూ ధర్మ ప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు జరిగాయి. దాదాపు 8500మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అంతకుముందు ఆముదాల మురళి, కేటీవి రాఘవన్, సునీత తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలను హెచ్‌డిపిపి కార్యదర్శి సన్మానించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా హెడ్డిపిపి ఏఈవో సత్యనారాయణ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కోకిల, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అప్రమత్తతే రక్ష

- విషపురుగులపై జాగ్రత్త వహించాలి
- పరిసరాలు పరిశుభ్రత ప్రాముఖ్యం

విశాలాంధ్ర-సింహాద్రిపురం: గ్రామీణ ప్రాంతాలలో నిర్లక్ష్యం అజాగ్రత్తలతో చాలామంది పాముకాటుకు బలవుతున్నారు. పొలం పనులలో ఎందరో అన్నదాతలు అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. ఇంటి ఆవరణలో పిచ్చి మొక్కలు చెత్తాచెదారం పాత సామాన్లు అస్తవ్యస్తంగా పడేసి పట్టించకపోకపోతే పాముల కీటకాలు విషపురుగులు చేరి వాటిని ఆవాసంగా మార్చుకుంటాయి. మనం అజాగ్రత్తగా ఉన్న సమయంలో దాడి చేస్తాయి. చిన్నచిన్న పురుగులు కూడా ఇడ్లీకి ప్రవేశించుకోకుండా జాగ్రత్తలు చర్యలు తీసుకుపోవడం ప్రమాదాలకు ఓ కారణమే వీటిని అరికట్టాలంటే అప్రమత్తత జాగ్రత్త చర్యలే కీలకం.

విష పురుగులు ఇంట్లోకి రావడానికి కారణాలు

- ఇంటి పరిసరాలలో పిచ్చిమొక్కలు పనికిరాని సామాన్లు రాళ్లు రప్పలు చెత్త చెదారాలు ఉండటం.
- ఇంట్లో ఎలుకలు, కప్పలు, ఏమి కీటకాలు లేకుండా చర్యలు తీసుకోకపోవడం. వాటికోసం పాములు వస్తూ ఉంటాయి.
- ఇంటి తలుపులకు రక్షణ జాలీలు ఏర్పాటు చేసుకోకపోవడం.
- చెరువులు జలాశయాల సమీపంలో జాగ్రత్త చర్యలు తీసుకోకుండా జీవించడం.
- ఇలా ఇంటి సమీపంలో పుట్టలు తదితరులు ఉండటం. పొలాలలో గట్లపై ఇంటి ఆవరణలో పెరట్లో ఎక్కువగా ఉండే గడ్డి.



కాటు వేసిన వెంటనే చేయాల్సింది..

- కరిచిన భాగాన్ని కదిలించకూడదు కాటు పైభాగాన మెత్తటి వస్త్రంతో కొంచెం బిగువుగా నెమ్మదిగా కట్టాలి.
- బాధితుడు ఒంటిపై బిగువుగా ఉండే ఆభరణాలు తీసేయాలి.
- కరిచిన చోట నోటితో రక్తాన్ని పీల్చుకూడదు. పీల్చిన వారికి హాని కలిగే అవకాశం ఉంది.
- బాధితులతో పాటు పక్కనున్న వారు కూడా ఆందోళన చెందకూడదు. అలా చేస్తే రక్తపోటు పెరిగి విషం త్వరగా శరీరమంతా వ్యాపిస్తుంది.
- కుట్టిన వెంటనే 20 నిమిషాల్లోపు సమీప ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించాలి.

ప్రాచీన కట్టడాలకు నిలయం గండికోట



విశాలాంధ్ర-మైలవరం: గండికోట ఒక అదుతేమైన దృశ్యం. దీనిని గ్రాండ్ కేనియన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు. జమ్మలమడుగు మండలంలోని గ్రామం. ఇది మండల కేంద్రమైన జమ్మలమడుగు నుండి పడమర దిశగా 14కి.మీ. దూరంలో ఎర్రమల పర్వత శ్రేణిపై ఉంది. పెన్నా నదీ ప్రవాహం ఇక్కడి కొండల మధ్య లోతైన గండిని ఏర్పరచడం వల్ల ఈ కోటకు గండికోట అని పేరు వచ్చింది. రెండు మూడు వందల అడుగుల ఎత్తున నిటారుగా ఉండే ఇసుకరాతి కొండల గుండా పెన్నా నదీ ప్రవాహం సాగే నాలుగు మైళ్ళ పొడవునా ఈ గండి ఏర్పడి ఉంది. నదికి దక్షిణతీరాన ఉవ్వెత్తున ఎగసిన కొండల మీద బ్రహ్మాండమైన రక్షణ గోడలున్నాయి. ఈ గ్రామంలో గల చారిత్రక కోట ప్రముఖ పర్యాటక ఆకర్షణగా నిలిచింది. విజయనగర కాలంలో గండికోటను 300 సంవత్సరాలు పెమ్మసాని కమ్మనాయక రాజులు పరిపాలించారు. పెమ్మసాని తిమ్మనాయుడు గండికోటను శత్రు దుర్భేద్యమైన రాతికోటగా నిర్మించాడు.గండికోట ఒక ప్రముఖమైన గిరిదుర్గం, దీని చరిత్ర 13వ శతాబ్దం రెండవ అర్థభాగంలో మొదలవుతుంది. గండికోట కైఫియత్ లో పశ్చిమ కళ్యాణి చాళుక్య రాజైన ఆహవమల్ల సోమేశ్వరచే మలికినాడు సీమకు సంరక్షకునిగా నియమించబడిన కాకరాజు సా.శ.1044 శుభకృతు నామ సంవత్సర మాఘ శుద్ధ దశమి (సా.శ.1123 జనవరి 9) నాడు చిన్న కోటను కట్టించెను అని పేర్కొనబడింది. రాజుపాలెం, కరీంనగర్ శాసనాల ప్రకారం ముసునూరి కమ్మనాయక రాజులలో మొదటి స్వతంత్ర పాలకుడైన మచాయ నాయునింగారు గండికోటను నిర్మించినట్లు అవగతం అవుతుంది. గండికోట విజయనగర సామ్రాజ్య కాలములో ఉదయగిరి మండలం (ప్రాంతం) లోని ఒక సీమకు రాజధానిగా ఉండేది. 16వ శతాబ్దపు రెండవ అర్ధభాగములో గండికోటను పెమ్మసాని కమ్మ నాయకులు తిమ్మానాయుడు, రామలింగ నాయుడు పాలించారు. విజయనగర సామ్రాజ్యం విచిన్నమైనపుడు, పదిహేడవ శతాబ్దం మధ్య ప్రాంతంలో అబ్దుల్లా కుతుబ్ షా సేనాని మీర్ జుమ్లా పెమ్మసాని కుమార తిమ్మానాయునికి మంత్రి పొదిలి లింగన్న ద్వారా విష ప్రయోగం చేయించి ఈ కోటను

స్వాధీన పరచుకొన్నాడు. కమ్మనాయక రాజులు గండికోటను మూడు వందలయేళ్ళకు పైగా పరిపాలించారు.

వీరి పాలనలో గ్రామాలని మూడు విధాలుగా విభజించారు. బండారువాడ, అమర, మాన్య విభాగాలుగా విభజించారు. ఇందులో బండారువాడ గ్రామాలు చక్రవర్తుల ఆధీనంలో ఉండేవి. మాన్య గ్రామాలు దేవాలయాల, బ్రాహ్మణుల ఆధీనంలో ఉండేవి. అమర గ్రామాలు అమరులైన కోట అధ్యక్షుల ఆధీనంలో ఉండేవి. అందమైన లోయలు, ఎటు చూసినా అబ్బురపరిచే కమనీయ దృశ్యాలే ఇక్కడ కన్పిస్తాయి. ఎంతో ఘన చరిత్ర ఈ కోట సొంతం. ఎందరో రాజులు, రాజవంశాల పరాక్రమానికి, నాటి రాజకీయ, సామాజిక పరిస్థితులకు ఇది నిలువుటద్దం. ఈ కోటను సందర్శిస్తే ఆనాటి రాజుల పౌరుషాలు, యుద్ధాలు, నాటి రాజుల పరిపాలన గుర్తుకు వస్తుంది. దీని పరిసర ప్రాంతాల్లో 21 దేవాలయాలున్నాయి. పడమర, ఉత్తర దిక్కుల్లో పెన్నానది ప్రవహిస్తోంది. కోట నుంచి చూస్తే దాదాపు 300 అడుగుల లోతులో 250 అడుగుల వెడల్పుతో పెన్నానది కన్పిస్తుండడం విశేషం. ఇక్కడున్న జుమ్మామసీదు ఎంతో ప్రాచుర్యం పొందింది. మసీదు ప్రాకారం చుట్టూ లోపల 64 గదులు, బయట 32 గదులుండి ఎంతో ఆకర్షిస్తాయి. ఎలాంటి నేరాలకైనా కౄరీరమైన శిక్షలు ఉండేవి. చిన్న దొంగతనానికి కాలు, చేయి తొలగించేవారు. రాజద్రోహానికి పాల్పడితే కళ్ళు పీకేసి సూదులు చెక్కిన కర్రతో చంపేసేవారు. పెద్ద దొంగతనాలకు గడ్డం కింద కొక్కెం గుచ్చి వేలాడదీసి చంపేసేవారు.

తాళ్ళపాక అన్నమయ్య ఆహోబిల మఠ సంస్థాపనాచార్యులైన శఠగోప యతీంద్రుల దగ్గర సకల వైష వాగమాలను అభ్యసించిన పిదప దారి వెంబడి పలు ఆలయాలను దర్శిస్తూ తిరుమల చేరాడు. అ యాత్రలో అప్పుడు వున్న గండికోట చెన్నకేశవాలయం దర్శించి చెన్నకేశుడిని "చీరలియ్యగదవోయి చెన్నకేశవా! చూడు చేరదేసి కన్నుల వో చెన్నకేశవా" అనిస్తుతించాడు.వృత్తాకారంలో ఉండే కోట చుట్టుకొలత దాదాపు ఐదు మైళుృంటుంది. కోట ముఖద్వారానికి ఎత్తైన కొయ్య తలుపులు ఇనుప రేకుతో తాపడం చేయబడి ఉన్నాయి. తలుపులపై ఇనుప సూది మేకులున్నాయి. కోట ప్రాకారం ఎర్రటి నున్నని శాణపు రాళ్ళతో నిర్మించారు. కొండ రాతి పై పునాదులు లేకుండా గోడలు నిర్మించారు. ఈ గోడలు 10 నుండి 13 మీటర్ల ఎత్తున్నాయి. చతురస్రాకారంలోను, దీర్ఘ చతురస్రాకారంలోను 40బురుజులున్నాయి. గోడపై భాగాన సైనికుల సంచారం కోసం 5 మీటర్ల వెడల్పుతో బాట ఉంది.కోట అంతరాగంలో మాధవరాయ, రంగనాథ ఆలయాలున్నాయి. ముస్లిం నవాబుల కాలంలో ఈ ఆలయాలను ధ్వంసం చేశారు. అప్పటి శిథిల శిల్పాలు ఇప్పటికీ దర్శనమిస్తాయి. మీర్ జుమ్లా జామా మసీదును సుందరంగా నిర్మించాడు. కోటలో పెద్ద ధాన్యాగారము, మందుగుండు సామగ్రి గిడ్డంగి, పావురాల గోపురం, మీనార్లు ముఖ్యమైన కట్టడాలు. ఇంతే గాక జైలు, రంగ్ మహల్ ఉన్నాయి. నీటి వసతి కోసం రాజుల చెరువు, కత్తుల కోనేరు, ఇంకా చాలా చెరువులు, బావులున్నాయి.





గతంలో ఈ కోటలో సుందరమైన, ఆహ్లాదకరమైన ఉద్యాన వనాలు, తోటలు ఉండేవి. పెమ్మసాని నాయకులు గండికోటను జనరంజకంగా పాలించినట్లు ప్రతీతి. ఇప్పుడు గండికోటలోని శిథిలాలు, మిగిలి ఉన్న కట్టడాలు ఈ కోట గత వైభవానికి ప్రతీకలుగా నిలిచి ఉన్నాయి.



రంగనాథాలయం: ఈ ఆలయం గురించిన మొట్టమొదటి ప్రస్తావన శా.1479 (సా.శ.1557) నాటి ఒక శాసనంలో కనిపిస్తుంది. ఆ శాసనం గండికోట లోని రంగనాయకుని గుడికి భూమిని మాన్యంగా ఇచ్చినట్లు తెలుపుతుంది. ఈ ఆలయనిర్మాణశైలిని బట్టి చూస్తే రంగనాథాలయం నూటికి నూరు పాళ్ళూ విజయనగర రాజుల నిర్మాణం అని స్పష్టమౌతుంది. ఈ ఆధారాలను బట్టి ఈ ఆలయాన్ని సా.శ.పదహైదవ శతాబ్దంలో నిర్మించినట్లు చెప్పవచ్చు.

మాధవరాయ దేవాలయం: ఈ ఆలయం గురించిన మొట్టమొదటి ప్రస్తావన సా.శ.పదహారవ శతాబ్దానికి చెందిన శాసనాలలో కనిపిస్తుంది. ఆలయంలో మనకు కనిపించే శిల్ప కళా లక్షణాలు, ఆలయనిర్మాణశైలిని బట్టి చూసినా ఆలయ నిర్మాణం అదే కాలంలో జరిగినట్లు తోస్తుంది. ఆలయనిర్మాణాన్నీ, అందలి శిల్పకళారీతుల్నీ, వాటి లక్షణాలనూ విశదంగా అధ్యయనం చేసిన మీదట ఈ ఆలయాన్ని సా.శ.పదహారవ శతాబ్దం తొలినాళ్ళలో (దాదాపుగా 1501-1525 మధ్యకాలంలో) నిర్మించినట్లు చెప్పవచ్చు. 2011 భారత జనగణన గణాంకాల ప్రకారం ఈ గ్రామం 278ఇళ్లతో, 1118జనాభాతో 4278హెక్టార్లలో విస్తరించి ఉంది. గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు రెండు ఉన్నాయి. బాలబడి, ప్రాథమికోన్నత పాఠశాల, మాధ్యమిక పాఠశాలలు గూడెంచెరువులో ఉన్నాయి. సమీప జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆర్ట్స్ / సైన్స్ డిగ్రీ కళాశాల, పాలీటెక్నిక్, సమీప వృత్తి విద్యా శిక్షణ పాఠశాల, అనియత విద్యా కేంద్రం జమ్మలమడుగులోను, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల, సమీప వైద్య కళాశాల, కడప లోనూ ఉన్నాయి. మేనేజిమెంటు కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ప్రొద్దుటూరులోనూ ఉన్నాయి. గ్రామం ప్రధాన ఉత్పత్తులు కంది, సీతాఫలం, పసుపు, నిమ్మ తోటలు మొదలగు పంటలు పండిస్తారు.

తీపి గుర్తేనా..? పంచేనా!

- కలగానే మిగిలిపోతున్న 'అప్సా'
- రెండున్నర దశాబ్దాలుగా శిథిలావస్థలోనే
- వెయ్యి మంది కార్మికులు రోడ్డుపాలు
- వేలాది మంది రైతులకు కంటశోకం
- తిరిగి అప్సా ఫ్యాక్టరీని తెరిపించాలంటున్న రైతులు
- అన్నదాతను ఆదుకోవాలని వెల్లువెత్తుతున్న అభ్యర్థనలు
- ప్రభుత్వ చొరవపై కోడూరు వాసుల ఎదురుచూపు

రైల్వేకోడూరు ప్రాంతం పండ్ల తోటలకు ప్రపంచంలో ప్రసిద్ధికెక్కింది. నియోజకవర్గంలోని అనంతరాజుపేట అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ ఒకప్పుడు ఓ వెలుగు వెలిగింది. అయితే ఎవరి నిర్లక్ష్యమో..లేక రైతులు చేసిన పాపమో గానీ, ఫ్యాక్టరీ పరిస్థితి దయనీయంగా మారింది. మూతబడి రెండున్నర దశాబ్దాలు గడిచిపోయింది. పునఃప్రారంభం కోసం ఈ ప్రాంత వాసులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ నెలలో మరోసారి చైతన్యం వెల్లువెత్తనుందా? రైతులు, కార్మికులు, స్థానిక ప్రజల్లో ఇదే ప్రశ్న గుబాళిస్తోంది. - విశాలాంధ్ర-రైల్వేకోడూరు

కడప-రేణిగుంట జాతీయ రహదారి పక్కన జ్యూస్ ఫ్యాక్టరీ ఉండేది. తిరుపతి, తిరుమల, మదరాసు, బెంగుళూరు తదితర దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు జ్యూస్ ఎక్కువ కొనుగోలు చేసేవారు. వేసవిలో జ్యూస్‌కు ఎక్కువగా డిమాండ్ ఉండేది. 1955 నుంచి ఇక్కడ తయారు చేసిన జ్యూస్‌లు, జామ్‌లు, కూల్ డ్రింక్స్ దక్షిణ భారతదేశ వ్యాప్తంగా అమ్మకాలు జరిగేవి. వివిధ కారణాలతో ఈ ఫ్యాక్టరీ 1997లో మూతపడింది. తిరిగి దీనిని ప్రారంభించేందుకు ఏపి ఆగ్రోస్ సంస్థ ప్రయత్నం చేసినా కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వంలో అయినా జ్యూస్ ఫ్యాక్టరీకి పూర్వవైభవం వస్తుందా అని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ప్రభుత్వ స్పందన

రైల్వేకోడూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఫ్యాక్టరీ పునఃప్రారంభం అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. సీఎం సానుకూలత వ్యక్తం చేయడంతో కార్మికులకు ఉపాధి, రైతులకు వరం అవుతుందని రూపానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

శెట్టిగుంటలో మెగా ప్రాజెక్ట్ ప్రణాళిక

2016లో సీఎం చంద్రబాబు కడప పర్యటన సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని శెట్టిగుంటలో మెగా ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే 43.92ఎకరాలను ఏపీఐఐసీకి అప్పగించారు కూడా. అయితే ఆ ప్రాజెక్టు ఇంకా గమ్యానికి చేరలేదు.

రైల్వేకోడూరు, అనంతరాజుపేట, పులివెందుల పరిసర ప్రాంతాల్లో పండ్ల సాగు విస్తీర్ణం ఇలా..

- మామిడి: 15,600 ఎకరాలు
- అరటి: 11,000 ఎకరాలు
- బొప్పాయి: 6,000 ఎకరాలు

ప్రాసెసింగ్‌కు సదుపాయాలు లేక

ఇంతటి పండ్ల ఉత్పత్తి జరుగుతున్నా వాటి ప్రాసెసింగ్ కోసం స్థానికంగా సదుపాయాలు లేక రైతులు చిత్తూరు లేదా ఇతర జిల్లాలకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫ్యాక్టరీ తిరిగి తెరుచుకుంటే గిట్టుబాటు ధరలు, ఉపాధి, స్థానిక అభివృద్ధి సాధ్యమవుతాయని అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు. ఆ మేరకు పాలకులు, నాయకులు వెంబడి తిరుగుతున్న రైతన్నలు ఫ్యాక్టరీని పున:ప్రారంభించాలని అభ్యర్థిస్తున్నారు.

అలనాడు గొప్ప ప్రారంభం

1955లో డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ జ్యూస్ ఫ్యాక్టరీని అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆవిష్కరించడం ఆ ప్రాంతానికి గర్వకారణమైంది. ఆ రోజులలో మామిడి, జామ, అరటి, చీనీ వంటి పండ్లను స్థానిక రైతుల నుంచి కొనుగోలు చేసి జ్యూస్‌లు, జామ్‌లు, కూల్‌డ్రింక్స్ తయారు చేసి దక్షిణ భారతదేశ వ్యాప్తంగా పంపిణీ చేసేవారు. చవక ధరలు, నాణ్యతతో అప్సా జ్యూస్ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది.

బ్రాండెడ్ డ్రింక్స్ దెబ్బతో మూత

1997లో దేశవ్యాప్తంగా బ్రాండెడ్ కూల్‌డ్రింక్స్ దూసుకురావడంతో అప్సా అమ్మకాలు క్షీణించాయి. అధికారులు నిర్లక్ష్యం, మార్కెటింగ్‌లో లోపాలు, నిర్వహణ లోపాల వలన ఫ్యాక్టరీ తాళాలు వేసుకుంది. దాంతో సుమారు 1000మంది కార్మికులు నిరుద్యోగులుగా రోడ్లపైకి వచ్చారు. తరువాత కొందరు రాజకీయ నాయకులు లీజుకు తీసుకొని నడపడానికి ప్రయత్నించినా ఆ ధైర్యం నిలువలేదు. కాలక్రమంలో ఫ్యాక్టరీలోని విలువైన యంత్రాలు తుప్పుపట్టిపోయాయి.

మిగిలే ఉన్న అన్నదాత ఆశలు

కొత్త ప్రభుత్వం ఏర్పడ్డప్పు డల్లా జ్యూస్ ఫ్యాక్టరీ తెరచుకొనేనా బతుకులు తెల్లారకపోయేనా అన్న ఆశలు ఐదేళ్ళకోసారి అన్నదాతల్లో చిగురిస్తూనే ఉన్నాయి. ఆనాటి నుంచి అలవాటైన పండ్ల తోటల పెంపకంపై రైతన్నలకు ఇంకా మమకారం మిగిలే ఉంది. లాభనష్టాలకైనా ఓర్చి తోటల పెంపకానికి అలసిపోక ఎకరాల కొద్దీ సాగు చేస్తూనే ఉన్నారు. కూటమి ప్రభుత్వం కనికరించి అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ తెరుస్తారన్న బలమైన నిశ్చయంతో పంటలు సాగు చేస్తున్నారు.

పున: ప్రారంభానికి ప్రయత్నాలు

ఏపి ఆగ్రోస్ అధికారులు ఆరు ఏళ్ల క్రితం ఫ్యాక్టరీ ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కార్యకలాపాలు వాస్తవ రూపం దాల్చలేదు. సుమారు రూ. 7కోట్ల అంచనా వ్యయంతో పునఃప్రారంభ ప్రతిపాదన ప్రభుత్వానికి పంపించారు. హైదరాబాదు నుంచి కన్సల్టెంట్లు వచ్చి స్థలాన్ని పరీక్షించారు. కడప జిల్లాకు చెందిన అప్పటి ఏపీఐఐసీ ఎండి మధుసూదన్‌రావు కూడా ప్రాజెక్టుకు ఆసక్తి చూపారు. అయినప్పటికీ ఆ ఆశలు మధ్యలోనే ఆగిపోయాయి.

కర్షకుని స్వరం

రైల్వేకోడూరు పరిసరాల్లో పండ్ల ఉత్పత్తి రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో, అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ తిరిగి పని ప్రారంభించాలని వేడుకుంటు న్నారు. పండ్లు నష్టపోవకుండా నేరుగా ప్రాసెసింగ్‌కి చేరుతాయంటున్నారు. స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని ప్రభుత్వాన్ని గొంతెత్తి అభ్యర్థిస్తున్నారు. తద్వారా జిల్లా ఆదాయం పెరుగుతుందని సూచిస్తున్నారు. "మళ్లీ ఆ పాత రోజులు రావాలి. మన అప్సా జ్యూస్ గ్లాసులో మళ్లీ అదే రుచి, అదే పరిమళం కనిపించాలి." అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం దృష్టికి తీసుకెళ్లాం

మూత పడిన అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం కోసం సీఎం దృష్టికి తీసుకెళ్లి వివరించాం. ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించారు. ఈ ప్రాంత నిరుద్యోగులకు, కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ వ్యవసాయ రైతులకు వరం.

- ముక్కా రూపానందరెడ్డి, కడ ఛైర్మన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, రైల్వేకోడూరు

ప్రభుత్వానికి ప్రతిపాదించాం..

అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ పునఃప్రారంభానికీ సిఎం, డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లాం. అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి చొరవ తీసుకుంటామని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌తో చర్చించాం. వారు సానుకూలత వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు, కార్మికులకు ఉపాది అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నాం.

- అరవ శ్రీధర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, రైల్వేకోడూరు

ఫ్యాక్టరీ ప్రారంభిస్తే రైతులకు ప్రయోజనం

అనంతరాజుపేట పంచాయితీ పరిధిలో అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ పునఃప్రారంభిస్తే వివిధ రకాల పండ్ల జ్యూస్‌లకు డిమాండ్ పెరుగుతుంది. వ్యవసాయ రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభిస్తాయి రైతులు అభివృద్ధి చెందుతారు.

- పగడాల వరలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, రైల్వేకోడూరు

గిట్టుబాటు ధరలు లభిస్తాయి



అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభిస్తాయి. గతంలో ఒకటి, రెండు పంటలు పండించేవారు. ప్రస్తుతం రైతులు చాలా రకాల పండ్ల తోటలను ఎక్కువగా సాగు చేస్తున్నారు. అందులోను సేంద్రియ వ్యవసాయం రోజురోజుకూ పెరిగిపోతోంది. నాణ్యమైన దిగుబడులు వస్తున్నాయి. ఈ సమయంలో అప్సా జ్యూస్ ఫ్యాక్టరీ పునఃప్రారంభిస్తే మంచి డిమాండ్ ఏర్పడుతుంది. నిరుద్యోగులకు, కార్మికులకు ఉపాధి అవకాశాలు వస్తాయి.

- నాగినేని వెంకటరమణ, రైతు, శెట్టిగుంట

పున:ప్రారంభించకుంటే మరో ఉద్యమం

కార్మిక నాయకులు కడప అలంఖాన్ పల్లి కె.సుబ్బన్న, మంగంపేట ఎస్ శంకరయ్య, రైల్వేకోడూరు సికె మూర్తి, యర్రగుంట్ల గుజ్జుల ఓబులేసు అలుపెరుగని ఉద్యమాలు చేశారు. అదే తీరున తిరిగి పోరాటం చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం వెనువెంటనే చొరవ తీసుకోవాలి. కార్మిక, రైతాంగాన్ని ఆదుకోవాలి.

- తుమ్మల రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు

నూతన ఎస్ఐని కలిసిన వైసీపీ నేత దున్నుతల రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర- అట్లూరు:అట్లూరు మండల నూతన ఎస్ఐగా నాగ కీర్తన ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అట్లూరు మండల వైసిపి నాయకుడు, కొండూరు గ్రామపం చాయతీ అధ్యక్షుడు కువైట్ ఎన్నారై దున్నుతల రాజగోపాల్ రెడ్డి ఎస్ఐ నాగ కీర్తనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశ్శాలువతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. రాజగోపాల్ రెడ్డి వెంట పల్లెం వెంకట నర్సారెడ్డి, బోవిల్ల. తిరుపాల్రెడ్డి, దున్నుతల వంశీక ృషా?రెడ్డి పలువురు వైసీపీ నాయకులుపాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చట్టపర చర్యలు:ఎస్ఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలంలో మైనర్లు వాహనాలు నడిపితే ఓనర్లపైన, తల్లి దండ్రులైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లక్ష్మిప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు రాజంపేట ఎఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే అధ్వర్యంలో ప్రమాదాల నివారణకు ఎస్ఐ ఆఖస్మిక తనిఖీలు చేపట్టారు.పోలీసు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ వారిలో చైతన్యం తీసుకొస్తున్నారు.మోటర్ బైక్ నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. వాహనానికి సంబంధించిన సర్టిఫికెట్స్ అన్ని వాహనం వెంట ఉంచుకోవాలని సూచించారు. సర్టఫికెట్స్ లేకుంటే జరిమానాలు విధిస్తామని వాహన దారులలో చైతన్యం తీసుకువచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపరాదన్నారు. అతి వేగం ప్రమాదకరం అన్నారు.ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ రూల్స్ ను అనుసరించి వాహనం నడపాలన్నారు.తనీఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొని ఎస్ఐ కు సహకరించారు.

10న రైతు సమస్యలపై రాష్ట్ర వ్యాప్త ఆందోళన : సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర పిలుపు

విశాలాంధ్ర- మైలవరం : రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎదుర్కోంటున్నా సమస్యలను పరిష్కారం చేయాలని, రైతుల పట్ల కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 10 వతేదిన సిపిఐ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా జిల్లాలో అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో ఆందోళన చేయాలని పిలుపు నిచ్చారు. ఆదివారం జమ్మల మడుగులోని వివేకానంద జూనియర్ కాలేజీలో సిపిఐ నియోజకవర్గ కోశాధికారి మనోహర్ బాబు అధ్యక్షతన నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని,అందుకు గాను 6 కొట్ల70 లక్షల గోనెసంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందని, కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో విఫలమైందని ఆరోపించారు.తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నా కనీసం పంటను

ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పేపర్లకే పరిమితమ య్యారని ఆచరణలో శూన్యమన్నారు. కొనుగోలు కేంద్రం, రైతు సేవ కేంద్రం, రవాణా ఇన్ చార్జిలు, కస్టోడియన్ ఆఫీసర్లు రైస్ మిల్లర్స్ కుమ్మక్కైధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నరని పేర్కొన్నారు. 75 కేజీల బస్తాన్ని రూ. 1200 అమ్ముకొని బస్తాకు రూ. 400 నుంచి 500 వరకు నష్టపోతున్నారని కొనుగోలులో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని, దోపిడీని నివారించాలని కోరారు. దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల చుట్టుపక్కల ప్రాంతాలైనటువంటి దుగ్గనపల్లి నవాబుపేట చిన్న కొమెర్ల పెద్ద కొమెర్ల గ్రామాలు దుమ్ము, దూళితో అల్లాడుతున్నాయన్నారు. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పిన దాల్మియా యాజమాన్యం పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సిపిఐ తరుపున తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. దుగనపల్లిలో దుమ్ము ధూళితో పంట దిగుబడి సరైన గిట్టుబాటు ధర రాక రైతు మోషే ఆత్మహత్య చేసుకుంటే ఇంతవరకు ఆ కుటుంబాన్ని ఆదుకునే పరిస్థితి దాల్మియా యాజమాన్యం, కలెక్టర్ పట్టించుకునే పాపాన పోలేదన్నారు. కన్నె తీర్థంలో జిందాల్ స్టీల్ ప్లాంట్ నిర్మిస్తామని చెప్పి సంవత్సరాలు గడుస్తున్న చుట్టూ గోడలకే పరిమితం అవుతోందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగా సురేష్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ప్రసాద్, కార్యవర్గసభ్యులు చాంద్ బాషా, నాగేంద్ర,మంజుల,సంతోష్, కృష్ణ, సుభాన్, వెంకటరమణ, సుదర్శన్ రెడ్డి, జయంత్, తారాదేవి, పార్వతి, మధు, గంగాధర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సై నాగ కీర్తన, బదిలీపై వెళ్తున్న రామకృష్ణను ఘన సన్మానం

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరు మండల పోలీస్ స్టేషన్‌లోనూతన బాధ్యతలు స్వీకరించిన నాగ కీర్తనను బదిలీపై కడపకు వెళ్తున్న రామకృష్ణను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్యలు బొకే, శాలువాతో సన్మానించి, డ్రై ఫ్రూట్స్ అందజేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అరవ శ్రీనివాసులు రెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య వెంట కూటమి నాయకులు, నవీన్ రెడ్డి, పో త్త పి. నరసింహ, మట్టి ఈశ్వర్ రెడ్డి, బోవిల్ల. హరిక ృష? రెడ్డి, దేవర వెంకటేష్, బాలకృష్ణ కాసల.టైలర్ ఐవారయ్య, సిగే రవి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

వాటర్ ట్యాంకులు పరిశీలన మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు

విశాలాంధ్ర-సుండుపల్లె :మండల పరిధిలోని దశాబ్దాలుగా నీటి సరఫరా అందిస్తున్న ప్రధాన స్టోరేజ్ ట్యాంక్‌ను రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల టిడిపి అధ్య క్షులు చప్పిడి రమేష్ నాయుడు ఆదివారం పరిశీలిం చారు. ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ట్యాంక్‌ను పూర్తి స్థాయిలో శుద్ధి చేయించడంతో పాటు, పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నీటి సరఫరా వ్యవస్థలో లోపాలు లేకుండా క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు కొనసాగించాలని సంబంధిత శాఖ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, పారిశుద్ధ కార్మికులు, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిబావం కలిగి ఉండాలి

టిడిపి యువనేత మిన్నంరెడ్డి మౌర్య రెడ్డి

విశాలాంధ్ర-సుండుపల్లి : సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిబావం కలిగి ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువనేత మిన్నంరెడ్డి మౌర్య రెడ్డి పేర్కొన్నారు. సుండుపల్లి మండలం ఏటిగడ్డ రాచపల్లిలో శనివారం రాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి అంబలం పూజ రెడ్డయ్య రాజు గురుస్వామి ఇంటి దగ్గర స్వామి ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువనేత మిన్నంరెడ్డి మౌర్య రెడ్డి పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి అంబలం పూజలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై శ్రీ వెంకటేశ్వర స్వామివారి కృప కటాక్షం, చల్లని చూపు తప్పక ఉంటుందన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ అంబులం పూజ కు వెంకటేశ్వర స్వామి గోవింద మాల ధరించిన వెంకటేశ్వర స్వామి భక్తులు, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భజనలు చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మిన్నంరెడ్డి గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ ఆధ్వర్యంలో అల్యూమినీ మీట్

విశాలాంధ్ర -మదనపల్లె:మిట్స్ డీమ్డ్‌లో ఆదివారం హైదరాబాద్‌లో అల్యూమినీ మీట్‌ను నిర్వహించారు. ఇండస్ట్రీలిస్ట్ కౌడిన్య పేకేటి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సి.యువ రాజ్, టి.జి రవికుమార్, పూర్వ విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కౌండిన్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఈ సమావేశానికి రావడం సంతోషంగా ఉందని తెలిపారు.కాలేజీ నుండి చదువుతో పాటు సామాజిక సేవను సైతం నేర్పింది మిట్స్ అన్నారు. అదేవిదంగా భగవత్ గీత గురించి, అందులోని కొన్ని సూచనలు, పాటించడం వలన ఎలా ముందుకు సాగవచ్చు అనే విషయాల గురించి తెలిపారు. ఒకే లక్ష్యంతో అందరూ కలిసినప్పుడే అర్థవంతమైన పురోగతి సాధ్యమవుతుందన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సి.యువరాజ్ మాట్లాడుతూ 1998 సంవత్సరంలో మదనపల్లి బెంగుళూరు రోడ్డులో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాల అని అన్నారు.ఆనాటి నుండి అంచెలు అంచేలుగా ఎదిగి నేడు యూనివర్సిటీ స్థాయికి రావడం చాలా ఆనంద కరంగా ఉందని తెలిపారు. తమ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ముఖ్యంగా అత్యుత్తమ మల్టీనేషనల్ కంపెనీలలో వివిధ రాష్ట్రాల లో పనిచేస్తున్నారని, అంతేకాకుండా ఎంతో అత్యుత్తమ స్థానాలలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.రామనాథన్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ టి.జి రవి కుమార్, అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి నాగ శ్వేతా, అల్యూమిని అసోసియేషన్ సెక్రటరీ భరత్ విద్యార్థులు పాల్గొన్నారు.

బధిరుల ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశం..నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర-కడప :ఆంధ్రప్రదేశ్ బధిరుల ఉద్యోగుల సంఘం, జిల్లా శాఖ, వైఎస్ఆర్ కడప జిల్లా వారని తెలియజేసేందుకు మిక్కిలి సంతోషిస్తున్నాం. ఆదివారం వైఎస్ఆర్ కడప జిల్లా డాక్టర్ వై.ఎస్.ఆర్ ఇండోర్ స్టేడియం, క్రీడా ప్రాధికార సంస్థ, శంకరపురంలో మా జిల్లా శాఖ జనరల్ బాడి సమావేశంలో 2025-2028 సంవత్సరానికి ఆఫీసు బేరర్ల ఎన్నికలు నిర్వహిం చారు. ఈ ఎన్నికలలో నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

నూతనం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు:

1) అధ్యక్షులు : ఎం. శివ నాగ సంతోష్
2) అసోసియేట్ అధ్యక్షులు : ఎం.కొండయ్య రాజు
3) ఉపాధ్యక్షులు : పి. రాజశేఖర్ నాయుడు
4) ప్రధాన కార్యదర్శి : డి.నరేంద్ర రెడ్డి
5) ఆర్గనైజింగ్ కార్యదర్శి : టి. భూ ప్రకాష్ రెడ్డి
6) సంయుక్త కార్యదర్శి : డి.జైహింద్ రెడ్డి
7) ట్రజరర్ : ఎస్.మహేష్
8) మహిళా కార్యదర్శి : ఎ.రెడ్డమ్మ
9) ఈ.సి. మెంబర్లు 1 (లేడీ). : ఎస్.షబానా
10) ఈ.సి. మెంబర్లు 2 : కె.వి.సుబ్బారెడ్డి
11) ఈ.సి. మెంబర్లు 3 : ఎస్.గయాసుద్దీన్

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎన్జీఓ అధ్యక్షులు బి. శ్రీనివాసులు, ఎన్జీఓ ఎలక్షన్ ఆఫీసర్ సి.సిద్ధయ్య మరియు అసోసియేట్ ఎలక్షన్ ఆఫీసర్ వి.కుమార్ ఎన్నికల పరిశీలకులు పి. నిత్య పూజయ, ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండి క్యాప్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, అమరావతి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎ. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అధ్య క్షులు ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పేర్కొన్నారు.

ఆర్ఆర్ వీధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తా :ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లె:మదనపల్లి జిల్లా ఏర్పాటు ప్రక్రియ మొదలు కావడంతో మూడు సంవత్సరాలకు మునుపు మదనపల్లి జిల్లా కోసం పాదయాత్ర ద్వారా రామసముద్రం నుండి నిమ్మనపల్లికి పాదయాత్ర చేపట్టి జిల్లా సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రస్తుత శాసనసభ్యులు షాజహాన్ భాష కృషిని అభినందిస్తూ మదనపల్లి పట్టణం క్లాత్ మర్చంట్స్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం జెసిఎం కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మెల్యే షాజహాన్ భాషాను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆర్ఆర్ వీధి ప్రాంతంలోని వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని విన్నవించుకున్నారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వస్త్ర దుకాణాల అసోసియేషన్ వారి సమస్యలను పరిష్కరించి వారికి త్వరలో అసోసియేషన్ బిల్డింగ్ కోసం స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దలు చంద్రబాబు నాయుడు బెంగళూరు బస్టాండ్ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం మదనపల్లి జిల్లా చేసి నూట పది సంవత్సరాల మదనపల్లి ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారని ఆనందం వ్యక్తం చేశారు. వందేళ్ళకు మునిపే మదనపల్లి జిల్లా కావాల్సి ఉండేదని అప్పటి పాలకుల నిర్లక్ష్యంతో మదనపల్లికి అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో మదనపల్లికి అభివృద్ధి శూన్యమని, మదనపల్లి ను జిల్లాగా చేయకుండా తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు...

మదనపల్లి జిల్లాగా ప్రకటించడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఇక్కడి ప్రజలకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.. పెద్దలు చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క ృషితో మదనపల్లి జిల్లాగా ప్రకటించడం జరిగిందని తెలిపారు... సిటిఎం రోడ్ లో భారీ వృక్షాలను తొలగించి రోడ్డు 60 అడుగులు వెడల్పు చేయడం జరిగిందని త్వరలో రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు.. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారస్తులు సహకరించాలని కోరారు... అసోసియేషన్ బిల్డింగ్ కు స్థలం ఇచ్చేందుకు అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ తాళ్లగిరి, లుక్ అండ్ లైక్ ఖాదర్ కుట్టి, రాధాక ృష? సిల్క్ సారీస్ అధినేత ఉప్పు రామచంద్ర, హనుమాన్ సిల్క్ సారీస్ అధినేత ఆంజనేయులు, సోను, నిస్సార్ అహ్మద్, సర్పంచ్ మధు, ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి, తెలుగుదేశం నాయకులు ప్రశాంత్, నాగయ్య, జాఫరున్నీస, ఇందిరానగర్ నౌషాద్, పెద్ద సంఖ్యలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ అంటే మాకు ప్రాణం : ఏఎంసి చైర్మన్ పురం రామ్మూర్తి

విశాలాంధ్ర - పీలేరు :దివంగత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ నందమూరి తారక రామారావు అంటే తమకు ప్రాణ మని పీలేరు ఏఎంసి చైర్మన్ పురం రామ్మూర్తి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అయన తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపితం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్ని సుపరిపాలన అందిస్తు, తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుదని కొనియాడారు.నేటి నుండి ఈనాటివరకు టీడీపీ ఓ సునామిల ప్రభంజనం సృష్టిస్తోందన్నారు. తమ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్నివర్గల వారికీ చేయూతనిస్తు, సంక్షేమం, అభిరుద్ధి, సుపరిపాలన అందిస్తున్నా రని, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గనికి అభిరుద్ధి చేస్తు, మదనపల్లి జిల్లా, పీలేరు రెవిన్యూ దివిజన్ గా ఇచ్చిన మాట ప్రకారం చేసిన ఘనత పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కె దక్కిందని తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీఆత్మీయ సమ్మేళనంలో పురం రామ్మూర్తి

విశాలాంధ్ర - పీలేరు : ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో మంగళ గిరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యవసాయమార్కెట్ కమిటీ ఎఎంసి అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనములో పీలేరు ఏఎంసి చైర్మన్ పురం రామ్మూర్తి పాల్గొన్నారు.ఆయనతో పాటు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూర్ జిల్లా కార్యదర్శి ఎఎంసి డైరెక్టర్ కలప రవి మరియు మహేష్ టిడిపి యువ నాయకులు వెంకటరత్నం, కిషోర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులుకోసం లైబ్రరియన్ అధికారి దాతృత్వం

విశాలాంధ్ర - పీలేరు : పట్టణంలో చరిత్ర కలిగిన లైబ్రరీలో ఎందరో పాఠకులు విచ్చేస్తుంటారు.అందుకు వయో వృద్ధులు లైబ్రరీకి రావాలంటే అతి కష్టంగా ఉండడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న పీలేరు శాఖ గ్రంధాలయధికారి అమరనాథ్ తన సొంత నిధులతోనే మెట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లైబ్రరియన్ అమర నాథ్ మాట్లాడుతు లైబ్రరీని మరింత అభిరుద్ధి చేయాలన్న,పాఠకులును దృష్టిలో పెట్టుకొని దాతలు ముందుకు రావాలని అయన పిలుపు ఇచ్చారు. వయోవృద్ధులు పాఠకులు అభిమానులు గ్రంధాలధికారి అమర్నాథ్ దాతృత్వానికి హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్లో చిల్డ్రన్స్ సైన్స్ ఫెస్టివల్‌లో పీలేరు శ్రీ భువన విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పీలేరు : తిరుపతి పట్టణంలోని రాయలసీమ రీజనల్ సైన్స్ సెంటర్‌లో తిరుపతి భాలోత్సవం, సైన్స్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఫోర్త్ చిల్డ్రన్స్ సైన్స్ ఫెస్టివల్ వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో సైన్స్ ఫెయిర్, సైన్స్ డ్రామా, ఐడియా తాన్ పోటీలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాయలసీమలోని నాలుగు జిల్లాల నుంచి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పీలేరు శ్రీ భువన విద్యాలయం నుంచి 43 మంది విద్యార్థులు సైన్స్ ఫెయిర్, సైన్స్ డ్రామా, ఐడియా తాన్ పోటీలలో పాల్గొన్నారు. ఐడియా తాన్‌లో కారుణ్య మంచి ప్రతిభను సాధించి సర్టిఫికెట్ తో పాటు బహుమతిని అందుకున్నారు. అదేవిధంగా సైన్స్ ఎక్స్ ఫో నందు అక్షర రెడ్డి, తీర్ధరెడ్డి అనే విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ సాధించి సర్టిఫికెట్‌తో పాటు బహుమతులను ఆదివారం సాయంత్రం అందుకున్నారు. మంచి ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన విద్యార్థులను శ్రీ భువన విద్యాలయ కరస్పాండెంట్ గోరంట్ల ఉమా రమాదేవి, ప్రిన్సిపల్ గుణ లక్ష్మి అభినందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తమ విద్యార్థులను చదువులోనే కాకుండా వారి ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సైన్స్ ఫేర్ లకు శిక్షణ ఇచ్చి పంపడం జరుగు తుందన్నారు. ఇలా అనేక పోటీల్లో పాల్గొని తమ విద్యార్థులు బహు మతులు సాధించారన్నారు. విద్యార్థులు బహుమతులు సాధించడానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యా యులు షమీమ్, హరిప్రసాద్, పవన్ తేజ్‌లను వారు అభినందించారు.

వాలీశ్వర నీ భూములకు దిక్కెవరూ.?

ఆదాయం లెక్కలు తేల్చేదెవరు..!

విశాలాంధ్ర-రామసముద్రం : గత పాలకులు ఎంతో ముందు చూపుతో భావితరాలకు హిందూ ఆల యాలు చారిత్రాత్మకంగా కళా నైపుణ్యం భక్తితో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు ఆలయాల ఆలనా పాలనకు మాన్యాలు ఏర్పాటు చేశారు రాజులు రాజ్యాలు కాల గర్భంలో కలిసిపోయినా వారు నిర్మించిన ఆలయాలు నేటికీ చెక్కుచెదరకుండా నాటి రాజుల వైభవానికి నిలువెత్తు సాక్ష్యాలుగా నిలి చాయి. అయితే నేడు ప్రభుత్వాలు మారిన ఆలయ మాన్యాలు దిక్కు లేనట్టుగా కొంతమంది దశాబ్దాలుగా అనుభవిస్తున్నారు రాజ కీయ పెత్తనం కబ్జాదారులకు కవచకుండాలుగా కాపు కాస్తున్నాయి. ఏ ప్రభుత్వం వచ్చినా మాన్యాల జోలికి వెళ్లేందుకు అధికారులు సాహసించకపోవడం దురదృష్టకరం దేవాదాయ శాఖ ఒకటి ఉందా అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ప్రముఖ ఆలయాలకు ప్రసిద్ధి ఇక్కడ చోళులు విజయనగర సామ్రాజ్యపాలకులు నిర్మించిన ఆలయాలు నేటికీ తమ వైభవాన్ని చాటుతున్నాయి మండలంలోని ఆర్.నడుంపల్లి పంచాయతీ బల్లసముద్రం సమీపంలో పార్వతీ సమేతుడైన వాలీ శ్వర స్వామి ఆలయాన్ని నాటి రాజులు నిర్మించారు 4 కాపల్లి రెవెన్యూ పరిధిలో 154/8 సర్వే నెంబర్‌లో 5 ఎకరాల 78 సెంట్లు వాలీశ్వర స్వామికి మాన్యంగా ఉంది ఈ భూమి ఎవరి ఆధీనంలో ఉందో ఎవరు అనుభవిస్తున్నారో ఆలయానికి మాన్యం శిస్తు చెల్లిస్తున్నారో లేదో ఆ వాలీ శ్వర స్వామికి చెల్లిస్తున్నారో లేదో ఆ వాలీ శ్వర స్వామికే ఎరుక ఇప్పటికైనా దేవాదాయ శాఖ మండలంలోని ఆలయ మాన్యాలపై దృష్టి సారించి మాన్యాలను ఆక్రమణల నుండి కాపాడి ఆలయాలకు ఆదాయం వచ్చే విధంగా చూడాలని మండల ప్రజలు భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు కూటమి ప్రభుత్వమైన స్పందిస్తుందా లేదా అని వేచి చూడాల్సి ఉంది.

మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడం దుర్మార్గమైన చర్య

విశాలాంధ్ర-కొండాపురం: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంచంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని నిర?యించడంతో ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా వైయస్సా ర్సీపి జమ్మలమడుగు నియోజకవర్గ సమన్వయకర్త, శాసనమండలి సభ్యులు పి.రామ సుబ్బారెడ్డి మరియు పార్టీ ముఖ్య నాయకుల ఆదేశాల మేరకు మండలంలోని తాళ్ళ పొద్దుటూరు గ్రామంలో ఆర్.హరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ, ప్రభుత్వ దుర్మార్గపు చర్య గురించి ప్రజలకు వివరిస్తూ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేయాలని కోరుతుండడంతో ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని, ముఖ్యంగా యువత, విద్యావేత్తలు ప్రభుత్వ నిర?యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆయన తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ మండల మాజీ కన్వీనర్ లావనూరు నిరంజన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పుల్లన్న, ఎంపీటీసీ వేల్పుల గురుమోహన్, వాసుదేవరెడ్డి, రంగేశ్వరరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిదంగా మండలంలోని బెడుదూరు, వెంకయ్య కాల్వ, టి.కోడూరు, యర్రగుడి, చామలూరు, మురగం పల్లి, కొత్తపల్లి గ్రామాల్లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దయ్య, నీలకంత, రాము, శివారెడ్డి, రామాంజల్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు, పాల్గొన్నారు.

పీలేరులో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చెయ్యాలి

అన్నమయ్య జిల్లా డివిఎంసి సభ్యుడు బోదీషా వలి విజ్ఞప్తి

విశాలాంధ్ర - పీలేరు :పీలేరు పట్టణంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని అన్నమయ్య జిల్లా డివిఎంసి (%ణఎవీజ%) సభ్యుడు బోదీషా వలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. పీలేరు ఇప్పటికే రెవెన్యూ డివిజన్‌గా అభివృద్ధి చెందుతున్నందున, స్థానిక విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను మరింతగా విస్తరించేందుకు స్టడీ సర్కిల్ అవసరమని ఆయన తెలిపారు.బోదీషా వలి మాట్లాడుతూ, పీలేరు పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు పోటీ పరీక్షలకు అవసరమైన నాణ్యమైన కోచింగ్ కోసం దూర ప్రాంతాలైన హైదరాబాద్, ఢిల్లీ, మద్రాసు వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ఇది పేద మరియు వెనుకబడిన వర్గాల కుటుంబాలకు భారం అవుతుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను పీలేరు కేంద్రంగా ఏర్పాటు చేయడం అత్యవసరమని అన్నారు.స్టడీ సర్కిల్ మంజూరైతే ఉచిత కోచింగ్, లైబ్రరీ సౌకర్యాలు, అధ్యయన గదులు వంటి వసతులు అందుబాటులోకి వచ్చి స్థానిక యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని బోదీషా వలి అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పీలేరులో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను మంజూరు చేయాలని డివిఎంసి సభ్యుడు బోదీషా వలి అధికారులను విజ్ఞప్తి చేశారు.

భాధితులకు సామాజిక న్యాయం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథా రిటీ ఛైర్మెన్ ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, తనయులు యువనాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి, వరలక్ష్మి తమ్ముళ్లు సింగ మాల విశ్వనాథరెడ్డి,మహేందర్ రెడ్డి, మల్లి కార్జున్ రెడ్డి తలమునకలౌతున్నారు. నియో జకవర్గంలోని రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాల నుంచి భూ సమస్యలు,కుటుంబ కలహాలు, రహదారులు తదితర సమస్యల పరిష్కారం కోసం భాదితులు ముక్కా రూపానందరెడ్డి నివా సానికి వచ్చారు. జనం తాకిడి పెరిగి పోయిం ది. వివిధ సమస్యలపైన భాదితులు ముక్కా రూపానందరెడ్డి నివాసానికి వెల్లిన వారికి అందరికీ సామాజిక న్యాయం అందిస్తున్నారు. వివిధ సమస్యలపై రూపానందరెడ్డి నివాసం వద్దకు వెళ్లిన బాధితులకు అందరికీ ఉదయం టిఫిన్,మధ్యాహ్నం భోజనం వసతి ఏర్పాటు చేసి మానవత్వం చాటుకుంటున్నారు.

అసత్య ఆరోపణలు సబబు కాదు

విశాలాంధ్ర-గాలివీడు: గత 30 సంవత్సరాలుగా టిడిపి పార్టీకి సేవలందిస్తున్న తనపై అసత్య ఆరోపణలు చెయ్యడం సబబు కాదని తూముకుంట గ్రామ మాజీ ఎంపీటీసీ ఎం.పాపాసాబ్ ఖండిం చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 లో ఉత్తమ సర్పంచ్ పురస్కారం పొందడం, 2007 లో ఎంపీటీసీగా ఎన్నికై పార్టీ కోసం పనిచేయడం జరిగినప్పటికీ, రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు ఉద్దేశ్యపూర్వకంగా మసీదు నిధులపై తప్పుడు ప్రచారం చేస్తూ తనని బాధ్యున్ని చేస్తు న్నారని తెలిపారు.2016 నుంచి వచ్చిన వక్ఫ్ బోర్డు నిధులు ఇమామ్, మౌజన్‌లకు చెల్లించబడినవేనని, దుర్వి యోగం ఏదీ జరగలేదని స్ప ష్టం చేశారు. మసీదు స్థలం, నిర్మాణం దూదేకుల సమాజా నిదేనని పేర్కొన్నారు.రెండు సమాజాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు. ఈవిష యంపై విచారణ చేయకుండా టిడిపి మండల అధ్య క్షుడు తనను సస్పెండ్ చేయడం అన్యాయమని, మొత్తం వివరాలను రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్తానని పాపాసాబ్ తెలిపారు.

రొంపిచర్ల, పులిచెర్ల మండలాల ప్రజల అభిమతం

విశాలాంధ్ర - పీలేరు :ఏపీలో నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా గత ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకులు ఇచ్చినటువంటి హామీ మేరకు మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించారు. అదేవిధంగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే రెవిన్యూ డివిజన్లలో భాగంగా పీలేరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.చం ద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో పీలేరు నియోజకవర్గంలోని 6 మండలాలతో పాటు పుంగనూరు అసెంబ్లీ నియోజక వర్గంలోని సోమల,సదుం మండలాలను చేర్చారు. అయితే పుంగనూరు అసెంబ్లీలోని పులిచెర్ల, రొంపిచర్ల మండలాలను యధా ప్రకారం చిత్తూరు రెవెన్యూ డివిజన్లోనే ఉంచి ఆ రెండు మండలాలను పీలేరు రెవెన్యూ డివిజన్లో కలపకపోవడం దురదృష్టకరమన్నారు. నిజానికి పులిచెర్ల మరియు రొంపిచర్ల మండల కేంద్రాలు పీలేరు పట్టణానికి అతి సమీపంలో అనగా 15 కిలోమీటర్ల లోపలే ఉండడం కాకుండా రెండు మండ లాల్లోనే అన్ని రెవెన్యూ గ్రామాలు కూడా పీలేరు పట్టణానికి 15 కిలోమీటర్ల పరిధిలోనే కలవు.. ఆ రెండు మండలాలను పీలేరు రెవెన్యూ డివిజన్లో కలపకపోవడం వల్ల ఆ రెండు మండలాల ప్రజలు వారి రెవెన్యూ సమస్యలు పరిష్కరించు కోవడానికి 50 నుంచి 60 కిలోమీటర్ల దూరంలో గల చిత్తూరు రెవెన్యూ డివిజన్‌కు వెళ్లాల్సి ఉంటుంది.. రాష్ట్రంలో ప్రజలకు అనుకూలంగా ఏర్పాటుచేసిన రెవెన్యూ డివిజన్లు నిజంగా ప్రజలకు అత్యవసరమైన రెవెన్యూ సమస్యలు సులభంగా పరిష్కరించుకోవడానికే అయితే పులిచెర్ల, రొంపిచర్ల రెండు మండలాలను తప్పనిసరిగా పీలేరు రెవెన్యూ డివిజన్లో కలపాల్సిన అవసరం ఉంది. స్థానిక రాజకీయ నాయకుల స్వప్రయోజనాల వల్ల పై రెండు మండలాలను పీలేరు రెవెన్యూ డివిజన్లో కలపలేదనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉంది.. కొత్తగా ఏర్పాటు అయిన రెవెన్యూ డివిజన్లు రాజకీయ నాయకుల అవసరాలకు కాకుండా స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు అయినాయనే విషయం గమనించాలి.. పై రెండు మండలాల ప్రజల బలమైన అభీష్టం మేరకు పులిచెర్ల మరియు రొంపిచర్ల మండలాలను పీలేరు రెవెన్యూ డివిజన్లో కలిపి ప్రజలకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని పై రెండు మండలాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుచున్నారు. రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై ఈనెల 27న ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. డిసెంబర్ 27 వరకు అనగా ఒక నెల రోజులపాటు కొత్తగా ఏర్పాటు అయిన రెవిన్యూ డివిజన్ లపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే ప్రజలు సంబంధిత జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా తెలియ జేయాల్సి ఉంటుందన్నారు. రొంపిచర్ల, పులిచెర్ల మండలాల ప్రజలు మీ మండలాలను పీలేరు రెవెన్యూ డివిజన్లో కలపాలని కోరుకుంటే చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు మీరు అధిక సంఖ్యలో వినతులు పంపా ల్సిందిగా కోరుచున్నామన్నారు.ప్రజల సౌకర్యార్థం కోసమే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయనే విషయాన్ని మనం గమనించాలన్నారు.

విశ్వవ్యాప్తమైన వేమన కీర్తి : లెక్కల కొండారెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఆనాటి ప్రజల్లో సమతను, మమతను పెంచాలని విశ్వసందేశ విహారి యై తనదైన శైలిలో బోధ చేసిన వేమన విశ్వ వ్యాప్తమైన కీర్తిని సంపాదించుకున్నారని లెక్కల కొండారెడ్డి అన్నారు. జనవరిలో నిర్వహించబోయే వేమన జయంతి సందర్భంగా కడప రెడ్డి సేవా సమితి వారు ఆదివారంసేవాసమితి ప్రాంగణంలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వేమన పద్య పఠన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి ప్రధాన కార్య దర్శి కొండారెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే టందుకు వేమన పద్యాలను సరళ మనోజ్ఞంగా చెప్పారన్నారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

ప్రసంగిస్తూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండే ఉపమానాలే ఆయన పద్యాల్లో ఉపయోగించారని, తాను ఉపయో గించిన ప్రతిపద్యాన్ని పిండి దాని విలువను చివర వరకు లాగి ఆ సారాన్ని పద్యాలలో పొందుపరచారన్నారు. అధ్యక్షులు కుప్పిరెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ వేమన పద్యాలు నిత్య నూతనలై వెలుగొందు తున్నాయని, కులమత వర్గ రహితంగా అందరినీ ఆకర్షిస్తున్నాయ న్నారు. కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం వేమన జయంతి సందర్భంగా వేమన పద్య పోటీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో ఉన్నత భావాలనునింపుతున్నామన్నారు.

జిల్లా వ్యాప్తం గా వివిధ పాఠశాలల నుండి 150 మందికి పైగా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా వీరిలో 32మందిని ఎంపిక చేశారు. తరువాత ఈనెల 21వ తేదీన జరిగే పోటీలల్లో వీరిలో ముగ్గురుని మాత్రమే విజేతలుగా ప్రకటించి ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా 10,000,8,000,6,000 రూపాయలను అందజేస్తారు. మరో ఐదు మందిని ప్రోత్సాహిస్తూ రూ.2000 చొప్పున ఇస్తారు.న్యాయ నిర్ణయతలుగా డాక్టర్ పొదిలి నాగరాజు,డాక్టర్ జిబి సాయిప్రసాద్, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, గంగనపల్లి వెంకటరమణ, వై.దామోదరమ్మ, బి శ్రీదేవి వ్యవహ రించారు. డాక్టర్ తవ్వా వెంకటయ్య, శివన్నారా యణ రెడ్డి, విశ్వనాథరెడ్డి, మాచిరాజు రమణయ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

నూతన ఎస్ఐగా నాగ కీర్తన బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరు పోలీస్ స్టేషన్ సన్ఇన్సపెక్టర్గా నాగ కీర్తన ఆదివారం బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగ కీర్తన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామ న్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం, ఎర్రచందనం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ నాగ కీర్తనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ రామకృష్ణ సాధారణ బదిలీలలో భాగంగా కడప టూ టౌన్ పోలీసుస్టేష నకు బదిలీపై వెళ్ళారు.

లింగాల నూతన ఎస్ఐగా డి.జగదీశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-లింగాల: లింగాల పోలీస్ స్టేషన్కు ఇటీవల నియమి తులైన నూతన సబ్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి ఆదివారం అధికారి కంగా తన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం - ఎమ్మెల్యేఅరవ శ్రీధర్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు. పెనగలూరు మండలంలోని ముద్రపల్లికి చెందిన పతకమూరి షర్మిళకు 30.501, అనం తంపల్లికి చెందిన తిరుమాల సుబ్బయ్యకు 52.087, యపాటివారిపల్లికి చెందిన కురుగుంట్ల సుబ్రమణ్యంకు 22.900, మూగవారిపల్లికి చెందిన ఉట్లరేణు రెడ్డెయ్యకు 96.058, చెవ్వ గంగాదేవికి 34.900, వెంగమాంబపురంకు చెందిన మలిశెట్టి పెద్దనరసింహులుకు 21.207, చిన్నరాయిసముద్రంకు చెందిన మంచ సుబ్బమ్మకు 52.336,ఎన్ఆర్ పురం హరిజనవాడకు చెందిన డబ్బు రఘుపతికి 50.250,సత్తుపల్లికి చెందిన ముమ్మిడి లక్షమ్మకు 51.309,గంధంశెట్టి మల్లీశ్వ రమ్మకు 39.800,ఓబిలికి చెందిన గద్వాల్ షేక్ ఖలీల్కు 1,55.302, నారా యణ నెల్లూరుకు చెందిన ఎర్రజునుగారి విజయ్ కుమార్కు 42.983,ఎగువపల్లి గ్రామానికి చెందిన వరికూటి వెంకటకృష్ణయ్యకు రూ.40.350 భాదితులకు మంజూరైన చెక్లను తీసుకుని స్వయంగా భాదితుల నివాసాలకు వెళ్లి అప్యా యంగా పలకరించి చెక్లను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

పౌర హక్కుల మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న ప్రజా ఉద్యమాలకు మద్దతులిస్తూ 20వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చీమలపెంట వెంకటేశ్వర్లుకోరారు. ఐదు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజల పౌర ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ ఉన్నది. ఆ క్రమంలోనే నేటి వరకు రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న ప్రజా ఉద్యమాలకు మద్దతులిస్తూ 20వ రాష్ట్ర మహాసభలు జనవరి 10,11 తేదీలలో తిరుపతిలో జరుపుకుంటుంది. ఆదివాసీలను అడవుల నుండి తరం అడవులలో ఉన్న అపార ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగివడాన్ని ప్రజలు వ్యతిరేకించాలని ప్రజలకు తెలియచేస్తూ రెండు రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, బుద్ధి జీవులు మేధావులు, కవులు, కళాకారులు, హక్కుల కార్యకర్తలు సామాజిక వేత్తలు పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కరపత్ర ఆవిష్కరణలో ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శి రాయచోటి రవిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు పి.రెడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి యం.రవిశంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వంగిమల్ల రమణ, ఇర్షాద్ పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాలలో ముందుంజ

విశాలాంధ్ర-రాయచోటి: ఆరోగ్యంగా ఉన్న విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉం టారని రాయచోటి ఏపీ మోడల్ జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిని పి.మోజు నాబీన్ ఖానం అన్నారు. రాయ చోటి మోడల్ స్కూల్ ఆవరణములో ఆదివారం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక ఆరోగ్య శిబి రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాల పరిశుభ్రత తీసుకునే ఆహారము త్రాగునీరు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. బయట వండిన రకరకాల ఆహార పదార్థాలు తినడం మంచిది కాదన్నారు సమావేశంలో ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్ట్ మేనేజర్ టి.స్వాతి మాట్లాడుతూ సమాజంలోని యువతి యువకులు ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఓఆర్ డబ్ల్యు సుహాసిని, జూనియర్ కళాశాలవిద్యార్థులు పాల్గొన్నారు.

పందేటివారిపల్లిలో 104 వైద్యసేవలకు అనుమతి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: మండ లంలోని విపిఆర్ ఖండ్రిక పంచాయితీ కేంద్రంలో రెగ్యు లర్గా 104 ద్వారా వైద్య సేవలు అందించే వారు.సుమారు రెండ న్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న పందేటి వారిపల్లి నుండి విపిఆర్ ఖండ్రికకు రావాలంటే వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు ఇబ్బందిగా ఉంది. 104 వైద్య సేవలు పందేటివారిపల్లిలో కూడ అందించాలని స్థానిక గ్రామ స్తులు చమర్తి రామరాజు (ఎల్ఐసి) మానవతా దృక్పథంతో స్పందించి సంబంధిత అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో మాట్లాడి పందేటి వారిపల్లిలో 104 వైద్య సేవలు అందించేందుకు అనుమతులు సాధిం చారు. స్థానికులు రామరాజును హృదయ పూర్వకంగా ప్రశంసిం చారు.104 వైద్య సేవలకు అనుమతి సాధించిన రామరాజు ను అబినందిస్తూ వైద్య సిబ్బంది,బిజెపి మండల అధ్యక్షులు నాగినేని బాలసుబ్ర మణ్యం తదితరులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శెట్టిగుంట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లీలా,పిహెచ్ఎన్ రమణమ్మ,హెల్త్ అసిస్టెంట్ శివశంకర్ గౌడ్, సూపర్ వైజర్ సావిత్రి,ఎంఎల్ శారద,ఏఎన్ఎం మంజులరాణి,ఆశా శ్రీలేఖ, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయవాడ సమావేశానికి హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్లు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: విజయవాడలో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మార్కెట్ కమిటీల అభివృద్ధి సమావేశానికి అన్నమయ్య జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్లతో కలిసి వాల్మీకిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళి పాల్గొన్నారు.

డా. పఠాన్ రహీం ఖాన్ సేవలకు సత్కారం

విశాలాంధ్ర- మైలవరం : జమ్మల మడుగు పట్టణంలోని ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో ఆదివారం హైదరా బాద్లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(సెంట్రల్ యూనివర్సిటీ) హిందీ విభాగాధిపతి డాక్టర్ పఠాన్ రహీంఖాన్కు గడియారం సాహితీ పీఠం అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఎల్ నారాయణరెడ్డి, డాక్టర్ తిప్పా బత్తిన నరసింహులు, లైబ్రేరియన్ బాబ్జిలు కాశ్మీర్ శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా డా.నారాయణ రెడ్డి మాట్లాడుతూ పఠాన్ రహీం ఖాన్ హిందీ భాషకు విశిష్ట సేవలు చేస్తున్నారని ఎనలేనివని పేర్కొన్నారు. తనకు జరిగిన సత్కారం పట్ల రహీంఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి అమీర్, దాదా ఖలం దర్,లక్ష్మీనారాయణ,ఓబులేసు, తిరుపతిరెడ్డి,మహేశ్వర్రెడ్డి పాల్గొన్నారు.

విజయ మృతదేహాన్ని నివాళులర్పించిన చింతల

విశాలాంధ్ర-గుర్రంకొండ మండలం తరిగొండ గ్రామం నందు ఆర్. యం.పి.డాక్టర్ ఎ.చలపతినాయుడు సతీమణి ఎ.విజయ (60) మర ణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు తరిగొండ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతాన లక్ష్మీ రెడ్డమ్మ తల్లి ఆలయంలో పెరిగిన భక్తుల తాకిడి

విశాలాంధ్ర-గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో వేంచేసియున్న రెడ్డమ్మ దేవత దేవస్థానానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సం తానం లేని మహిళలు ఆలయ అర్చకులు ఇచ్చే ఆకుపసరు మందును సేవించి, ఆలయ పుష్క రిణిలో పవిత్ర స్నానమాచరించి, అమ్మవారి సన్నిధానంలో వరపడి ముడుపులు చెల్లించారు. ఉదయం ఆలయ అర్చ కులు అమ్మవారికి పంచా మృత అభిషేకం చేసి, పరిమళభరిత పుష్పా లతో సర్వాంగ సుంద రంగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బదులూ లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు.

మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-వాల్మీకిపురం : స్థానిక ప్రభుత్వ పీవీసీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్థానిక సహార చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్యశిబి రానికి విశేషస్పందన రావడంతో దాదాపు 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరం ఆర్గనైజర్లు సాధిక్, అయ్యప్ప, ప్రసాద్, ఇర్ఫాన్లు రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మదనపల్లె పట్టణానికి చెందిన శ్రీరామ స్వామి హృదయాలయ ఆసుపత్రి, అగ్రవాల్స్ ఐ ఆసు పత్రి, రామాలా. మల్టిస్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రి, కేశ విహామ్ ఫిజియో థెరపీ ఆసుపత్రిల వైద్యుల సహకారంతో ఉచితంగా గుండె పరీక్షలు, కంటి పరీక్షలు, పంటి పరీక్షలు, ఆర్థోపెడిక్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రులు వైద్యులు, వైద్య సిబ్బంది, సహారా చారిటబుల్ ట్రస్టు సభ్యులు, జమీల్, ఖలందర్, అషర్, అష్రుప్, అయ్యప్ప, జావీద్, మున్నా, ఇమ్రాన్, సయ్యద్ బాషా పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేయించండి: మంచూరు

విశాలాంధ్ర - అట్లూరు: ప్రధానమంత్రి ఆవాస్ యోజన - ఎన్టీఆర్ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు ప్రక్రియ సోమవారం నేటి తో ముగుస్తుం దని కడప జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు అర్హులైన ప్రతి ఒక్క పేదవానితో దరఖాస్తులు చేయిం చాలని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు. ఆది వారం చరవాణిలో ఆయన మీడియాతో మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు సొంత ఇల్లు నిర్మించుకు నేందుకు కూటమి ప్రభుత్వం అందరికీ ఇల్లు పథ కాన్ని అమలు చేసి సొంత ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మంజూరు చేస్తుం దని తెలిపారు. అర్హు లైన లబ్దిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు నివేషణ స్థలాన్ని కేటాయి స్తుందని తెలిపారు. సొంత ఇల్లు లేని కుటుంబాలకు ఇంటి నిర్మాణం

కోసం ప్రభుత్వం రూ.2.50 లక్షలవరకు ప్రభుత్వం సాయం అందిస్తుందని, అర్హులైన పేదలు గ్రామ సచివాల యాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రేషన్ కార్డు లేని వారు కూడా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ అవకాశాన్ని ఉమ్మడి కడప జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.

వినియోగంలోకి రాని సిహెచ్‌సి

- వైద్య సేవలు అందక రోగుల ఇక్కట్లు
- ప్రారంభించి రెండు సంవత్సరాలైనా రోగులకు అవస్థలే
- ఆలస్యానికి కారణం అధికారులు తప్పిదమే
- వైసిపికి తొత్తుగా పనిచేసిన డిసిహెచ్ఎస్
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఇంది రెడ్డి శివారెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు: సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుంది ఇంతవరకు వినియోగంలోకి రాలేదని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెన్నూరులో దాదాపుగా 5కోట్ల రూపాయలతో సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణాలు చేపట్టారు. ఏదోకొంపలు మునిగిపోతున్నాయన్నట్టు పనులు పూర్తికాకుండానే గత వైసీపీ ప్రభుత్వంలో ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి హిమాదేవి (డిసిహెచ్ఎస్) గత వైసీపీ ప్రభుత్వానికి తొత్తుగా పనిచేసింది. ఎలక్షన్లు దగ్గర పడుతున్నాయని గత పాలకులు చెబితే ఆమె శిరసావహించిందన్నారు. ఆరోగ్య కేంద్రం వినియోగంలోకి రాక ప్రజలకు వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. అధికారుల తప్పిదంతోనే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రస్తుత ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి చొరవ తీసుకొని కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తేవడంతో పనులు ప్రారంభించారన్నారు. అంత ఎమర్జెన్సీగా ప్రారంభించాల్సిన అవసరం ఏమొచ్చిందో అని ఆయన ప్రశ్నించారు. జిల్లా ఆరోగ్య రంగంలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు వెనుకబడి ఉన్నాయని అందుకు కారణం హిమాదేవే అన్నారు. ఆమెకు ఆరోగ్యం విషయాలలో అంత నాలెడ్జి లేదని ప్రమోషన్లపై జిల్లా అధికారిగా వచ్చిందని ఆయన ఆరోపించారు. పేపర్లో ఫోటోలకు ఫోజులు ఇవ్వడానికి ముందు ఉంటారని పనిచేయడం మాత్రం చేతకాదని అన్నారు. ఇప్పటికైనా ఆమె తీరు మార్చుకోవాలని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అలాగే చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అనేక సమస్యలు ఉన్నాయని ఆమె పట్టించుకోవడంలేదని తెలిపారు. ఆమె తీరు మార్చుకోకపోతే ప్రజలు ఇబ్బందులకు గురవుతారని ఉన్నతాధికారులు గమనించాలని ఆయన కోరారు.

కార్యకర్తలకు అండగా టిడిపి

- టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి

విశాలాంధ్ర-వేంపల్లి: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన చక్రాయపేట మండల పరిధిలో పలు గ్రామాలను సందర్శించారు. ఇటీవల మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్డయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. తర్వాత కొండావాండ్లపల్లె గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి నాయకుడు పట్టం అశోక్ ను ఆయన పరామర్శించారు. అశోక్ ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

కల్తీ మాంసం విక్రయిస్తే జైలుకే

- ఈవో నాగభూషణం రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: కల్తీ మాంసం విక్రయిస్తే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈవో నాగభూషణంరెడ్డి హెచ్చరించారు. వేంపల్లిలో ఆయన మాంసపు దుకాణాలను పరిశీలించారు. ధరల గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి పంచాయతీ పరిధిలో కల్తీ మాంసం విక్రయిస్తున్నారన్న నేపథ్యంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్పందించామన్నారు. గత మూడు వారాలు గా మాంసం విక్రయాలపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు. ఇందుకు పలుమార్లు మాంసం దుకాణాలను పర్యవేక్షించామన్నారు. మా పర్యవేక్షణకు దుకాణా యజమానులు స్పందించారని ప్రస్తుతం ఆరోగ్యవంతమైన మూగజీవాల మాంసాన్ని విక్రయిస్తున్నారన్నారు. కల్తీ మాంసం విక్రయించినట్లు రుజువైతే సెక్షన్ 37 ప్రకారం జైలుకు వెళతారన్నారు. నిరంతరం ఇదే ప్రక్రియ కొనసాగాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలన వ్యవహారంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు రహంతుల్లా సహాయ సహకారాల అందించారని ఆయన తెలిపారు.

ఆత్మహత్య యత్నం.. కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర-మైలవరం: మండల కేంద్రంలో ఉన్న జలాశయంలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన మహిళా ను పోలీసులు కాపాడిన సంఘటన జలాశయం వద్ద చోటుచేసుకుంది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ప్రొద్దుటూరుకు చెందిన లక్ష్మి అనే మహిళ జలాశయం వద్ద ఒంటరిగా కనిపించడంతో మహిళను చూసినవారు మైలవరం ఎస్సై శ్యాంసుందర్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. వెంటనే శ్యాంసుందర్ రెడ్డి హృదయకుమార్, రమేష్ అనే కానిస్టేబుల్ పంపించారు అప్పటికే జలాశయం గేటు వద్ద ఉన్న మహిళ పోలీసులను చూడగానే ముందు వైపుకు వెళుతుండగా కానిస్టేబుల్ వేగంగా వెళ్లి ఆ మహిళను కాపాడారు. వివరాలు అడిగగా తనది ప్రొద్దుటూరు అని ఆర్థికమైన సమస్యలు వున్నందుకు చనిపోవాలని ఇక్కడ కు వచ్చినట్లు తెలిపింది. అనంతరం ప్రొద్దుటూరులో వున్నా భర్త చిన్న గురప్పకు సమాచారం ఇచ్చి స్టేషన్కు పిలిపించి హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ సమస్యలకు చావు పరిష్కారం కాదని ఇంట్లోనే సమస్యలను పరిష్కరించుకోవాలని హితవు చెప్పారు. అనంతరం భార్య, భర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. మహిళను కాపాడిన పోలీసులను పలువురు అభినందించారు.

పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో రథోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ పరిధిలో ఉన్న గ్రామదేవత శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో ప్రతి ఆదివారం, మంగళవారం, శుక్రవారం జరిగే రథోత్సవం వైభవపేతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ కనుమ పోలేరమ్మఅమ్మవారి భక్తులందరూ యొక్క మొక్కుబడులను చెల్లించుకున్నారు కార్యక్రమాన్ని చేపట్టారు అమ్మవారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలను సేకరణ చేపట్టి అమ్మవారి ఆశీస్సును పొందారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పూజారులు ఆలయ సిబ్బంది అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ 1982-83 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. స్థానిక ఎస్కే ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో మిత్రులందరూ గత స్మ ృతులను నెమరవేసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చాలా కాలం తర్వాత వారు కలుసుకోవడంతో పరస్పరం బాగోగులు అడిగి తెలుసుకుంటూ భావోద్వేగంతో సంభాషణలు సాగాయి. సుదూర ప్రాంతాల్లో స్థిరపడి ఉన్న కొంతమంది పూర్వ విద్యార్థులు కూడా ప్రత్యేకంగా హాజరై తమ అనుభవాలను పంచుకోవడంతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా మారింది. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆత్మీయ వాతావరణంలో ఏర్పాటు చేసిన విందుభోజనంతో కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-చెన్నూరు: శ్రీవెంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ కమలాపురంలో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్, కిమ్స్- సవీరా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె, కంటి, దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డాక్టర్ నగేష్, పాఠశాల కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. శిబిరంలో ఈసీజీ, రక్తపోటు, మధుమేహం (షుగర్) పరీక్షలు, 2డి ఎకో, పరీక్షలు నిర్వహించడంతో పాటు గుండె, కంటి, దంత సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు, వైద్యుల సలహాలు అందించారు. 100 మందికి పైగా ప్రజలు పాల్గొని వైద్యసేవలను వినియోగించుకున్నారు. ఉపాధ్యాయుడు సుబ్బ రాయుడు, మేనేజర్ కోట్ల రామాంజనేయులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సంప్రదాయ కళారంగానికి ప్రతిబింబం 'జానపద కోలాటం'

విశాలాంధ్ర-తొండూరు: పల్లె జీవితానికి ప్రతిబింబంగా నిలిచే కోలాటం, నేటి ఆధునిక ప్రభావాలలో కూడా తన ప్రత్యేక స్థానాన్ని తిరిగి సంపాదిస్తోంది. 'కోలా' అంటే కర్ర ఆ కర్రను లయబద్ధంగా ఆడే ఆటే కోలాటం. ఇది కేవలం వినోదం మాత్రమే కాదు, గ్రామీణ సంస్కృతి, సామూహిక స్ఫూర్తి, సాంప్రదాయ కళారంగానికి ప్రతినిధిగా నిలిచే నృత్యరూపం. ఒకప్పుడు పల్లెటూర్లలో చిన్న పెద్దచోట్ల కోలాట బృందాలు తరచుగా కనిపించేవి. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా పాల్గొనడం దీనికి ప్రత్యేక అందాన్ని తెచ్చేది. పౌరాణిక కథలు, జానపద ఘట్టాలను ఆధారంగా చేసుకొని రూపొందించిన కోలాటపాటలు, లయలతో సాగుతూ ప్రేక్షకులను అలరించేవి. గ్రామోత్సవాల్లో, పండుగల్లో, పంటపండుగల్లో కోలాటం లేకుండా కార్యక్రమాలు జరిగేవి కాదు. అయితే కాల ప్రవాహంలో మీడియా వినోదాల పెరుగుదలతో కొన్నేళ్లపాటు ఈ జానపద కళ మరుగునపడింది. గ్రామీణ కళాకారుల సంఖ్య తగ్గి, కోలాట కర్రల శబ్దం వినబడనంత నిశ్శబ్దం నెలకొంది. కానీ ఇటీవల పరిస్థితులు మారుతున్నాయి. సాంప్రదాయ కళల పట్ల మళ్లీ ఆసక్తి పెరగడం, స్కూళ్లు, కాలేజీల్లో జానపద ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇవ్వడం, యువత ముందుకు రావడంతో కోలాటం కొత్త ఊపును సంతరించుకుంటోంది. ప్రస్తుతం పల్లెల నుంచి పట్నాల వరకు వందల సంఖ్యలో కోలాట బృందాలు క్రియాశీలంగా ఉన్నాయి. బతుకమ్మ, సంక్రాంతి, బోనాలు, శ్రీరామనవమి, గ్రామోత్సవాలు, జాతరలు, తిరునాళ్లు ఏ కార్యక్రమమైనా కోలాట ప్రదర్శనలతో కళకళలాడుతోంది. రంగురంగుల దుస్తులు, రిత్మిక్ కర్రల ధమరిసే శబ్దాలు, లయపూరిత నృత్యచలనాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేస్తున్నాయి. సాంప్రదాయం తెచ్చిన అందాన్ని, కళాకారుల ప్రతిభను, గ్రామీణ సాంస్కృతిక వారసత్వాన్ని మళ్లీ వెలుగులోకి తీసుకొస్తున్న ఈ కోలాట పునరుద్ధరణ జానపద కళకు తిరిగి వచ్చిన వసంతమే అని చెప్పాలి.